## నేపథ్యం ...

బంగాళాఖాతం తీరాన ఉన్న విశాఖపట్టణం శతాబ్దాలుగా సకల ప్రజానీకాన్ని ఆకర్షిస్తోంది. నేడు ముఖ్య ఓడరేవుగా, తూర్పు నౌకాదళ ప్రధాన కేంద్రంగా, భారీ ఉక్కు పరిశ్రమకు నిలయంగా ప్రపంచస్థాయి ఆసుపత్రులు, విద్యా సంస్థలతో అలరారుతోన్న యీ ' సిటీ ఆఫ్ డెస్టినీ ' తూర్పు తీరానికి మణిహారం వంటిది. 1930 ప్రాంతాలలో మత్స్యకారులు అధికంగా నివసించే ఒక చిన్న పట్టణంగా ఉన్న వైజాగ్‌లో వారి అభివృద్ధికై రామకృష్ణ మిషన్ శాఖ ప్రారంభింప బడింది.

యుగావతారులైన శ్రీ రామకృష్ణులు 1836 సం॥లో జన్మించారు. 1897 సం॥లో శ్రీరామకృష్ణుల ప్రధాన శిష్యులైన స్వామి వివేకానంద పశ్చిమ బెంగాలులోని బేలూరు మఠం ప్రధాన కేంద్రంగా రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్‌లు స్థాపించారు. ఈ జంట సంస్థలు ప్రస్తుతము 181 కేంద్రాలతో దేశ విదేశాలలో వ్యాపించాయి.

## విశాఖపట్టణ కేంద్రం

1911 సం॥లో దివ్య జనని శ్రీ శారదాదేవి విశాఖపట్టణం మీదుగా ప్రయాణం చేస్తూ "ఆహా! ఇది ఎంత సుందర ప్రదేశం" అని ఆనందాన్ని వ్యక్తపరచారు. 1924 సం॥లో రామకృష్ణ మఠం, రామకృష్ణ మిషన్‌ల రెండవ అధ్యక్షులైన స్వామి శివానంద (మహాపురుష్ మహారాజ్) మద్రాస్ వెళుతూ మధ్యలో వైజాగ్‌లో దిగి ఇక్కడ కొన్ని రోజులు విడిది చేశారు. ఆ విధంగా వైజాగ్ కేంద్రానికి బీజం పడింది. అనంతరం 1938 సం॥లో స్వామి నిశ్రేయసానందజీ ఆధ్వర్యంలో ప్రముఖ వ్యాపారవేత్త శ్రీ కంచర్ల రామబ్రహ్మంగారి సహాయ సహకారాలతో విశాఖపట్టణం రామకృష్ణ మిషన్ ఆవిర్భవించింది. 1939 సం॥లో బేలూరు మఠానికి అనుబంధం కావింపబడింది. ఒక గుడిసెలో నాడు నిరుపేద మత్స్యకార విద్యార్థుల ఉచిత వసతితో ప్రారంభమై నేడు అనేక కార్యక్రమాలతో సంపూర్ణ సంస్థగా విరాజిల్లుతోంది.



• రామకృష్ణ బీచ్

### ఆశ్రమము



• ఆశ్రమము - 1941



• శ్రీ దేవాలయ ప్రారంభోత్సవం - 1991



• స్వామి విరజానందజీ - 1946



• శ్రీ ప్రార్థనలో భక్తులు

### స్కూలు



• ప్రార్థన సభ



• శ్రీ డా॥ ఎస్. రాధాకృష్ణన్ - 1961



• స్కూలు - 1958



• స్కూలు బిల్డింగ్‌లు

## ప్రస్తుత కార్యక్రమాలు

రామకృష్ణ బీచ్ దగ్గర సుమారు 3.5 ఎకరాల ప్రాంగణంలో విలసిల్లుతూ ఆంధ్రప్రదేశ్‌లో రామకృష్ణ వివేకానందుల ఆశయ సాధనకై పాటు పడుతోంది.

**1. శ్రీ రామకృష్ణుల విశ్వజనీన దేవాలయము** : పూజ, హారతి, భజనలు, సత్సంగములు, ఆధ్యాత్మిక విషయాలపై ప్రవచనాలు మొదలైన కార్యక్రమాల నిర్వహణ.

**2. శ్రీ రామకృష్ణ మిషన్ హైస్కూల్** : రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొంది ఎల్.కె.జి నుండి పదవ తరగతి వరకు ఆంగ్ల మాధ్యమంలో బాల బాలికలకు విద్యాబోధన. మహారాణి పేటలో కలెక్టరు ఆఫీసు దగ్గర విశాల ప్రాంగణంలో నేడు సుమారు 900 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. 1958 సం॥ నుండి ఆర్థికంగా వెనుకబడిన విద్యార్థులకై పనిచేస్తున్నది.

**3. సెరిబ్రల్‌పాల్సీ క్లినిక్** : 1997 నుండి బుద్ధి మాంద్యం గల చిన్నారులకు యోగా, ఫిజియో థెరపీ, స్పీచ్ థెరపీ, హైడ్రో థెరపీలతో ఉచిత సేవలు.

**4. ఉచిత కంటి చికిత్సా శిబిరములు** : గ్రామీణ ప్రాంతాలలో తరచుగా ఉచిత కంటి చికిత్సా శిబిరాల నిర్వహణ.

**5. వారం వారం గ్రామీణ వైద్య శిబిరములు** : సుదూర మారుమూల గిరి జనులకు ప్రతీవారం ఉచిత చికిత్సతో పాటు, ఉచిత మందుల పంపిణీ.

**6. గ్రంథాలయము - పఠన మందిరము** : పబ్లిక్ లైబ్రరీలో పిల్లల విభాగం, రిఫరెన్సు విభాగం, పత్రికా విభాగాలతో పాటు 18000 గ్రంథాలు కలవు. రీడింగ్ రూమ్ ప్రవేశం ఉచితం.

**7. ప్రదర్శన శాల** : సజీవ మూర్తుల వంటి బొమ్మల ద్వారా శ్రీరామకృష్ణుల దివ్యజనని శ్రీ శారదాదేవి, స్వామి వివేకానందుల జీవిత చరిత్రలు వారి బోధనల ప్రచారం - ఆశ్రమానికి ఇది అదనపు ఆకర్షణ. ప్రదర్శన శాలకు ప్రవేశం ఉచితం.

**8. బుక్‌స్టాలు** : రామకృష్ణ - వివేకానంద - వేదాంత సాహిత్య పుస్తక విక్రయశాల కలదు.

**9. ప్రవచనములు** : ఆశ్రమంలోనే కాక నగర ఇతర ప్రాంతాలలో కూడ మూర్తి త్రయ విశేషాలతో పాటు ఆధ్యాత్మిక ప్రసంగములు.

**10. వ్యక్తిత్వ వికాస తరగతులు** : ప్రతీ ఆదివారము వ్యక్తిత్వ వికాస తరగతులతో పాటు వేద పఠనము, యోగా తరగతుల నిర్వహణ (యువకులకు మాత్రమే).

### సాంస్కృతిక కార్యక్రమాలు



• పుస్తక విక్రయశాల



• బొమ్మల ప్రదర్శన



• లైబ్రరి



• వ్యక్తిత్వ వికాస తరగతులు

### ఉత్సవాలు



• అమృతోత్సవము - 2014



• అమృతోత్సవము - ఊరేగింపు



• ఆలయం రజతోత్సవాలు - 2015



• రజతోత్సవాలలో పిల్లల నృత్యం

## హుద్ హుద్ తుఫాన్ రిలీఫ్



● వాటర్ సప్లై ప్రాజెక్టు



● వాటర్ రిలీఫ్



● ఆహారం పంపిణీ



● సోలార్ లైట్లు మరియు దుప్పట్ల పంపిణీ

**11. నైతిక విద్యా కార్యక్రమాలు** : విశాఖపట్టణం, పరిసర ప్రాంతాల కాలేజీలు, పాఠశాలల్లో నైతిక విద్యపై క్లాసులు, స్వామి వివేకానంద ఆశయాలు, బుద్ధి వికాసం గురించి విద్యార్థులకు అవగాహన కల్పించడం.

**12. రిలీఫ్** : సాధారణంగా జరిగే ఈ కార్యక్రమాలతో పాటు ఈ కేంద్రము వరద, అగ్ని ప్రమాద, తుఫాను బాధితులకు, ఆపన్నులకు తక్షణ సహాయం అందిస్తోంది. 2014 అక్టోబరులో సంభవించిన పెను తుఫాను 'హుద్‌హుద్' సమయంలో అనేక సహాయ కార్యక్రమాలను నిర్వహించింది. నగరంలోని వివిధ ప్రాంతాలకు మూడు టాంకర్ల ద్వారా, త్రాగు నీటి సరఫరాతో పాటు, సుదూర గ్రామాల్లో 3500 కుటుంబాలకు ఆహార సామగ్రిని అందచేసింది. 8300 కుటుంబాలకు సెల్ చార్జింగ్ సౌకర్యం గల సోలార్ లాంప్స్ అందచేసింది. సుదూర మారుమూల గ్రామం "వాలాబూ" లో అనియత విద్యా కేంద్రాన్ని నిర్మించింది. ఈ కేంద్రంలో అంగన్ వాడి కార్యక్రమాలు, స్త్రీలకు ఉచిత టైలరింగ్ శిక్షణ ఉచిత సంచార వైద్యశాల నడుపబడుతున్నాయి. పది గ్రామాలకు సుదూరంగా ఉన్న నీటి వనరుల నుండి HDP పైపులు అమర్చి నీటి సరఫరా కావించింది. పై కార్యక్రమాలకై 1 కోటి 40 లక్షల రూపాయలను ఖర్చు చేసింది.

## జాతీయ యువజన దినోత్సవం



● జాతీయ యువజన దినోత్సవం 2016 - ప్రేక్షకులు



● యువజన దినోత్సవంలో A P ముఖ్యమంత్రి -2016



● సమ్మర్ కాంపు



● టీచర్స్ వర్క్‌షాపు

## వైద్యము



● సెరిబ్రల్ పాల్సీ క్లినిక్



● సెరిబ్రల్ పాల్సీ క్లినిక్ లో పిల్లలు




● ఉచిత కంటి చికిత్సా శిబిరం



● సంచార వైద్య చికిత్సా సేవ

2011 నుండి 2014 వరకు **స్వామి వివేకానంద 150 జన్మదినోత్సవాలను** ఘనంగా నిర్వహించింది. ఈ సందర్భంగా అనేక కార్యక్రమాలు జరిగాయి. ఆశ్రమం స్థాపించి 75 సం॥లు అయిన సందర్భంలో 2014 లో ఆశ్రమ అమృతోత్సవాల సందర్భంగా ఉపాధ్యాయుల వర్క్‌షాపు విద్యార్థులకు పోటీలు, యువజన సమ్మేళనాలు నిర్వహించబడినవి. స్వామిజీ జీవితం ఉపదేశాలతో కూడిన తోలు బొమ్మలాటలు నిర్వహించబడినవి. ముగింపు ఉత్సవాల సందర్భంగా ఆంధ్రా-తెలంగాణ భక్త సమ్మేళనం జరిగింది. సుమారు 3000 మంది భక్తులు, 70 మంది సన్యాసులు పాల్గొన్నారు. **2015 సం॥లో ఆలయ సంప్రోక్షణ రజతోత్సవాలు నిర్వహించబడినవి.**

దాతల, శ్రేయోభిలాషుల, స్వచ్ఛంద సేవకుల ఇతర సంస్థల హృదయపూర్వక సహకారం వల్లనే ఇంతటి అభివృద్ధి జరిగింది. వారందరినీ మనసారా అభినందిస్తూ భవిష్యత్తులోనూ రామకృష్ణ మిషన్ సర్వతో ముఖాభివృద్ధికి దోహద పడగలరని ఆశిస్తూ..

మార్చి 10, 2016 **స్వామి ఆత్మవిదానంద**
శ్రీరామకృష్ణ జయంతి. కార్యదర్శి

## గ్రామీణాభివృద్ధి



● అంగన్‌వాడి



● నాన్ ఫార్మల్ ఎడ్యుకేషన్ సెంటర్ - వాలాబూ



● టైలరింగ్ శిక్షణ



● నైతిక విద్యా కార్యక్రమము

# విహంగ వీక్షణం



ఆశ్రమ సమగ్ర దృశ్యం

## రామకృష్ణ మిషన్ ఆశ్రమం

రామకృష్ణ బీచ్, విశాఖపట్నం-530 003

email : visakhapatnam@rkmm.org
website : rkmissionvizag.org
Phone : 0891-2562561